'ఆంధ్ర వర్డ్స్ వర్త్' కవికొండలవారి కథానికలు

నేడు అటు నండితులనూ, ఇటు సామాన్య పాఠకులనూ అలరిస్తున్న సాహిత్య ప్రక్రియల్లో నవల, కథానిక ప్రధానమైనవి. వీటిలో కథ అదుపాతనమైనది. తెలుగులో అధునిక కథా రచన గురజాడ అప్పారావు గారినుండి అరంభమైనదని స్థూలంగా చెప్పుకొనవచ్చును. ఎంత తీరికలేని పాఠకుడైనా అతి తక్కువ సమయంలో దివిని ఆనందించడానికి సాధ్యమౌతుందిగనుకనూ, పత్రికలు దీనిని అధికంగా ప్రోత్సహించడం వలననూ నవల కంటే హెచ్చు ప్రాచుర్యాన్ని కథానిక పొందగలిగింది దీనిలో గూడా నవలలో వలెనే కథా వస్తువు. సన్నివేశ కల్పనము. పాత్రచిత్రణము మున్నగువానికి ప్రాధాన్యత వుండడమేగాక తక్కువ విధిలో కథను చెప్పవలసి వుండడంచే కథా రచయిత దీని విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధను తీసుకొనవలసి ఉంటుంది. సాధ్యమైనన్ని తక్కువ పాత్రలతో దృఢమైన స్థల కాలవైశిష్ట్యతలతో పిల్లినంత. కట్టుదిట్టంగా కథను నడిపించవలసి వుంటుంది. కనుక పరిమాణంలో చిన్నదయినా నవల కంటే కథానికా రచనలోనే రచయిత ఎక్కువ ప్రజ్ఞను ప్రదర్శింపవలసి ఉంటుంది.

పందొమ్మిదవ శతాబ్ది చివరి భాగంనుండి నేటివరకూ అనేకులు కథలను వ్రాశారు, అందులో చిరస్థాయిగా నిలువదగ గలిగిన వారిలో కవికొండల వెంకటరావుగారొకరు. వీరు 1931 నుండి కథలు వ్రాయడం ప్రారంభించి సుమారు మూడు వందల కథలు వ్రాశారు. వీనిలో రకరకాల ఇతివృత్తాలు కలిగిన కథలున్నాయి. సంఘంలోని వివిధ స్థాయిల్లో కలిగిన మనస్తత్వాలు గలిగిన వ్యక్తులు మనకీ కథల్లో ప్రత్యక్షమౌతారు. విశేషంగా కవికొండలవారు తన చుట్టూ ఉన్న వ్యక్తులు, పరిసరాలని ఎంత నిశితంగా పరిశీలించేవారో ఈకథలు చదువుతూ ఉంటే తెలుస్తుంది. కొన్ని కథలు చదువుతూ ఉంటే ఎంత విషాదంలో ఉన్నవాడైనా మనస్సంతా వికసించినట్లు నవ్వుకుంటాము. మరి కొన్ని కథలు చదువుతూ ఉంటే ఎంత కఠినహృదయమైనా ద్రవించిపోతుంది. ఇంకా కొన్ని కథలు చదివేటప్పుడుమహాంతం పుస్తకమూసి, కళ్లు మూసికొని, తన జీవితంలో గడిచిపోయిన సంఘటనలను నెమరు వేసుకుంటూ కొద్ది సేపు వుండిపోతాడు పాఠకుడు. మరికొన్ని కథలు చదువుతూ ఉంటే 'ఆసలీయన ఈ కథనెందుకు వ్రాసినట్లు?' అనే మీమాంసలో పడిపోతాడు.

వీరి కథలు ముఖ్యంగా భారతి, వినోదిని, ఆంధ్రభూమి, ఆంధ్రకిల్లి, ఆనంద వాణి, ఆంధ్రపత్రిక మున్నగు పత్రికలలో ప్రచురితము లైనవి తరువాత కవికొండల వారే వీనిని 'సుమనోహరాలు', శ్రీకళాపీఠపు రెండుమూడు సంపుటాలుగాను "పొట్టి రచికలు-వాలుజడలు మరో పది కథలు', పెనుమంటలి జైనదేవుడూ మున్నగు పది కథలు" అనే సంపుటాలుగానూ ప్రచురించారు.

కవికొండల వారి కథల్లో అధికభాగం నవ నాగరికతకు దూరమై, అర్థికంగానూ, సాంఘికంగానూ సంఘంలో అట్టడుగున లేదా దిగువ అంతస్థుల్లో జీవించేవారి ఇతిహాసాలు కన్పిస్తాయి. కాని వీళ్ళల్లో ఉన్న అమాయకత్వం, మానవత్వం, ప్రేమ, జాలి, తృప్తి మరెక్కడా కన్పించవు

"మద్దెరవళి" కథలో గోదావరి ఉబ్బుమీగుతూ ప్రవహిస్తుంది. ఆ వరదలో లంకమీది కుటీరాలు, కుటీరాల్లోని జనం మునిగి కొట్టుకు పోవడం గట్టున చేవలమ్మ కొంటున్న ఇవ్వని చూచింది. ఆ చేవలమ్మిం టివి వదలి వరదలో పెనిమిటి జాడ కనిపిస్తుందేమోనని వెదకుతూ గట్టమ్మటే వాలు పడవలా నడుస్తూ ఉంది. వన్నెయి గంపలైంది...మూడైంది...ఆరైంది. ఆ స్త్రీ నడుస్తూనే ఉంది ఆమె పెనిమిటివరదలో కలవనూ,ఆడవికొమ్మల్లూ,కోడెత్రాచుతోకనూ పట్టుకుంటూ, వదలిపెట్టు వరదలో పెనుగులాడుతున్నాడు. ఏమి చేయగానికి అశక్తురాలైన ఆ స్త్రీ భర్తను చూస్తూ గట్టుమీద నడుస్తూనే ఉంది. ఆమె కాలికున్న మట్టెలు రవళిస్తూనే ఉన్నవి. చీకటి పడింది. భర్త ఒడ్డు చేరాడు. ఇద్దరూ కూలబడ్డారు గట్టు మీద. "ఈత్తున్నంతసేపూ నేను విన్నాది ఈమట్టెల దమ్మునే" అన్నాడు నాడు "మరీ పొద్దల్లా నీకోసమై ఈ గట్టుమీద నడవించెవరను కున్నావు? నేనే? ఈ మట్టెల్లో నేనే?" అన్నదాపిల్ల. కరదమీదలు పాఠకుడు కూడా వరద వేగంలో కొట్టుకు పోతాడు కథావాహినిలో అద్భుతమైన సన్నివేశంతో పాఠకుడుక్కిరి బిక్కిరి అవుతాడు. వరద దృశ్యాన్ని కళ్ళకు గట్టినట్లు చూపిస్తారు రచయిత. భార్యా భర్తలసమాగమంతో, వారి సంభాషణతో కన్నులు చెమర్చుతుంది పాఠకునికి.

'వల్లమ్మ' మోగుడు త్రాగుబోతు. పని, పాటా లేకుండా త్రాగివచ్చి, రోజంతా కష్టపెట్టి కొట్టి గంజికి నాలుగు దబ్బులుసంపాసంపాదించుకొచ్చిన భార్యను చావబాదడం మాత్రమే వాణికి తేలవాను. ఒకనాడు వల్లమ్మను పాము కరచింది.

కట్లు మోసుకెళ్ళే లారీలో ఆమెను పట్నం చేర్చారు. అక్కడి లారీతెచ్చే కట్లుకోసం ఎదురు చూస్తున్నాడు వల్లమ్మ మోగుడు. లారీ కట్లుతోపాటు వల్లమ్మనూ తెచ్చింది. "నావల్లాలు! ఇక్కడికేలా వచ్చింది?" అంటూ వాడు ఆమె పరున్న చోటికివెళ్లాడు. ఏం చేయగలడు? వల్లమ్మ ఆఖరు చూపు సగం తెరచి "నా బాబా! ఈ ఏలప్పుడు నేవింటివద్ద సావడమంటూ ఉంటే నిన్ను చూడ్డానికే పోయాదాన్నేమో! ఇక్కడ వస్తున్నాను కాబట్టి నిన్ను చూడగల్గుతున్నాను. పుణ్యాత్మురాల్ని" అంటూ ప్రాణం వదిలింది. ఈ కథ చదివి ఎవడైనా కంటనీరెట్టకపోతే అతడు మానవుడే కాడు. పేదవాళ్ళలో ఉండే పరస్పరానురాగాన్ని దక్కుగా చూపిస్తారు రచయిత

కాని, వేంకటరావుగారికి స్త్రీ ప్రేమమీద నున్న విశ్వాసము, పురుషులు ప్రదర్శించే ప్రేమ యెక్కువ ఉన్నట్లు కన్పించదు. ప్రతి కథలోనూ స్త్రీయే ఎక్కువ త్యాగం చేస్తుంది ప్రేమను వర్షిస్తుంది, 'ఆడవి ప్రేమ' లో పెళ్ళికాని పడుచుకుంటు బొర్రదొర, దుమ్ములమ్మ, అర్ధరాత్రి ఏకాంతంలో కలుసుకుంటారు. ఇంతలో ఒక పెద్దపులి జంట వారి గూడెంలోకి వస్తుంది. బొర్రదొర తాడితెచ్చి తాను దుమ్ములమ్మ తాడిక్రింద విల్లుని భయంతో "ఒరేః ఏలారా?" అని అడుగుతుంది. బొర్రదొర తాటిమువ్వలో కూర్చుని పులుల చేష్టలుగురించి ప్రత్యక్ష వ్యాఖ్యాన మిస్తుంటాడు, ఇంతలో ఒక ఎలుగు తాటిచెట్టెక్కబోతుంది దుమ్ములమ్మ దాన్ని పైకెక్కనీయకుండా దాని రెండు కాళ్ళమీద తన పాదాలు ఆణచిపెట్టి. దాని చేతుల్ని అటొకటి, ఇటొకటి తన చేతులతో ముందుకు ఉంచి తాటిచెట్టుకు రాచుకుపోయేలా రాపాడుతుంది గుండె కాయ వెలికి వచ్చేదాకా. బొర్రదొర దిగివచ్చాక దుమ్ములమ్మ అంటుంది "నా వంటి ఆడదానికి ప్రేమ గుండె నంటి పెట్టుకొని ఉంటుంది. బొర్రా" అని.

ఇలాంటి నిరుపేద దంపతుల ప్రేమను స్త్రీ ప్రేమకొని బొమ్మత్యాన్ని తెలిపే కథలు హృదయాన్ని ద్రవింప జేసే కథలు మరెన్నో ఉన్నాయి. పేద దంపతులకూ ధనవంతులైన భార్య భర్తలకూ మధ్యనుండే అనురాగాంలోని తారతమ్యాన్ని 'అదేలకపోతే' అనే కథలో తక్కగా చూపిస్తారు. ఇనిని, ఐసవయ్యలు కిరోసిన్ డిపోలో పని చేస్తుంటారు. అక్కడే వారి కాపురం. ఒకనాడు ఐసిని కష్టపడి శత్రువును ప్రవహించింది. ఆ తరువాత ఒకనాడు కొందరు సంపన్న గృహిణులొక సభ నేర్పాటుచేసి ఐసిలాంటి వాళ్ళను పిలిచి, "పిల్లలు కలిగే విధంగా మీ భర్తలతో ప్రవర్తించవద్దాని ఉండేకోర్తారు. ఐసిని అంటుంది. "ఓ ఉన్యాసమ్మగారూ! ఆడీ లేకపోతే, మేం చచ్చిపోతాం తల్లీ ఈ అంధకార ఇంధుంలోపడి, తల్లీ మాకు భాగ్యభోగ్యాలు లేనేలేవు. అదైనా ఉంచండి" రోజంతా శ్రమపడి, డబ్బు అందించే సర్వసౌభాగ్యాలకూ అనందాలకూ దూరమైన అశ్రమజీవులు అంత హాయిగా నిద్రపోవడానికి గల కారణాన్ని కవి కొండల వారు ఐసిని నోట చెప్పించారు. అలాగే 'లిగాడు'లో లిగాడు త్రాగడానికి వెళ్తే లిగత్తె వాడికోసం ఎదురుచూస్తూ, ఉన్న కొద్దిగంజి వాడికోసం అట్టిపెట్టి ఎదురుచూస్తూ ఉంటుంది. అదే కథలో రైలు డ్రైవరు ఎలూప్ త్రాగడానికి పోతే వానిభార్య క్లబ్బుకు పోతుంది. ఎంత తేడా! ఈ రెండు తరగతుల దంపతుల దాంపత్యంలోని భేదాన్ని కవి కొండలవారు ఎంతో తక్కగా చిత్రిస్తారు ఈ కథలో.

పేదవాడ్జి చూస్తే పేదవాడికి కలిగినంత జాలి ధనవంతునికి కలుగదు. ఇది మనం కొద్ది పరిశీలనతో తెలిసికొనగలిగిన సత్యం. 'నానుభూతి'లో ఒక రిక్షా కుర్రాడు లాగుడు రిక్షాను కొండమీది విశాఖపట్నమహల్‌కు లాక్కొనిపోతుంటాడు. రిక్షాలో పెద్దమనిషి తొంగర పెడుతూ వుంటే, క్రొత్తగా పరచిన కంకర రోడ్డుమీద బండిలాగుతున్నాడు, అంతలో ఒక మొనలేని రాయి అతని కాలికి గ్రుచ్చుకుంది. కాలిని విదిల్చాడు గట్టిగా. రక్తంతో ఎర్రనైన రాయి దూరి రోడ్డుమీద పడింది. అక్కడ కూలి పనిచేసే ఒక ముసలివిడి ఆ దృశ్యం చూచి ఆ కుర్ర వాణ్ణి గురించే ఆలోచిస్తూ, రొట్టె ముక్కా, మంచినీళ్ళూ కొండమీద కి తీసికొనవెళ్ళి అలసిపోయిన కుర్రవాడి కందిస్తుంది యీ కథ చదివితే ముసలి దాని బాధ్యం తలుచుకొంటే మనకు సిగ్గేస్తుంది, ఇలాంటి తక్కని కథలు, మనలను మనం మరిచిపోయేట్లు చేసేకథలు. చక్కని వీక్షణలుదెప్పే కథలు కవికొండల వెంకటరావుగారు ఎన్నో వ్రాశారు. 'నానుగెడ్డు'మ అప్పులవాడు తోలుకెళ్తే తానే ఎద్దయి గానుగను త్రిప్పిన పత్తెమ్మను తలచుకుంటే ఒళ్ళుజలదరిస్తుంది. 'రాయులూ! ఇంకా ఇంకరంబండి రాలేదూ,' కథలో రోజంతా రైల్వే లైను మీద పనిచేసి రాత్రికి పిల్లనంత త్వరగా భర్తను చేరుకోవాలనే తహతహతో ఎదురొత్తె మెయిల్ ఎక్కబోయి రైలు క్రింపడి మొక్కలైపోయిన సూరి తిరంపుకు వస్తే హృదయాన్ని ద్రవింపచేస్తుంది. 'ఎన్ని అమావాస్యలు'లో పకాన్‌కు కట్టవలసిన వడ్డీ గురించి ఆలోచిస్తూ పోలీసు సూపరింటెండెంటుగారి కారు క్రిందపడి కనుకలేకుండా స్వర్గస్తురాలైన పాపిడి గుర్తు వస్తే మనసు దరించిపోతుంది. విశేషం ఇలాంటి పాత్రలను, ఇలాంటి సన్నివేశాలను సృష్టించి చక్కని కవికొండల వెంకటరావుగారి పరిశీలనా ఎటిమి, ప్రజ్ఞ అనన్యసామాన్యములు

ఇక కొన్ని కథలు తక్కని హాస్యాన్ని అందిస్తాయి "పడకగది-వంటగది"లో కర్పూరావు నంపన్నుడు, చదువుకున్న వాడు, సరదామనిషి, భార్య శశికాంత మాట కారి, ఇక్కడ వారి సంసారం ఎలా ఉంటుందో ఒక సన్నివేశంలో చూపిస్తారు, కడుపు చెక్కలయ్యేట్లు నవ్విస్తూ కర్పూరావుకు సినీతారల పిచ్చాలంటే మోజు. వాటిని తెచ్చి గోడలకు తగిలించి భర్తకు పాఠం చెప్పడంకోసం ఒకనాడు భర్త వచ్చేసరికి పడకగదిలో వి బొమ్మలిన్నిటినీ నాన్స్ పేపర్లంటించి వేస్తుంది

భార్యామణి. నంద్రెండు కొట్టడంతోనే భర్త వచ్చి లాల్చీ చేతులు పైకెగబోసుకుంటూ "మాడోనేవ్! ఆ రాయి యిలాతే!" అంటూ మేడకొట్టిన పటం తగిలించి కాళ్ళు కడుక్కొనడానికి పెరట్లోకి వెళతాడు. తిరిగి వచ్చేసరికి శశికాంత ముందుగా మాడైన్ లో నుండి కత్తిరించి పెట్టుకున్న గోరిల్లా బొమ్మదానిమీద కరిపించి వేస్తుంది. ఆభర్త వచ్చి, లోపలికి, పడకగదిలో ప్రవేశించాక వారి సంభాషణ ప్రతియొక్కరూ చదివితీర వలసిందే: ప్రతిపదం పాఠకుణ్ని పొట్ట పగిలేట్లు నవ్విస్తుంది.

మరికొన్ని హాస్యరస ప్రధానములైన కథల్లో మూఢనమ్మకాలను సాంఘిక దురాచారాలను, దురలవాట్లనూ, ప్రభుత్వ సంస్థల్లోని లోటుపాట్లనూ వ్యంగ్య ధోరణిలో చిత్రిస్తారు 'వర్డ్-అవర్-సహ ఎంట్' కథలో 'రిస్టెడ్ డివ్యాటీ కలెక్టరు సిరిమోళారావుగారు అవర్లులకూ సవర్లులకూ కలిసి తమ యింటి చావట్లో భోజనం ఏర్పాటు చేస్తారు. భార్య వడ్డనకు అంగీకరించదు. కాని ఆమె పిన్నగారు . తంబూసనయామి వడ్డించడానికి వస్తుంది. పాడవైన మనుబలో. మాంచి టాయిలెట్టులో. కాని చివరకు వచ్చేసరికి. చిరిగ్న కూర్చున్న వ్యక్తికి పెరుగు వడ్డించడంలో విగ్గు కాస్తా ఊడి విస్తట్లో పడుతుంది.

'సన్యేందిర' కథలో వడ్డీ వ్యాపారి విశ్వనాథం హాస్యాని కాలవాలం కారుక్లినరా - హార్టుక్లినరా'లో యజమాని ఉంపుడుగత్తెకోసం కారుక్లినరు వడేపాట్లు, 'రొమాన్సు పెళ్ళి'లో పెళ్ళికాకుండా జంటలుగా ఒంటరిగా తిరుగుతూ ఉండే కాలేజి విద్యార్థినీ విద్యార్థుల ఊహలూ, ఇబ్బందులూ - ఇవన్నీ చదువుతూఉంటే చదువుతున్నంతసేపూ చక్కని హాస్యం అర్థమౌతుంది. మన సంఘంలోని లోటుపాట్లను గూర్చిన ఆలోచనలూ ముసుకుకొంటాయి. 'అపురూప సుందరి'లో లారీక్రింద పడనున్న చిన్నపిల్లను కాపాడబోయి తానే లారీకి బలియైన శ్రీనివాసరావు జీవనగమనం కథనమై చూపిస్తారు. ఐసిని, ఐసవయ్యలు కిరోసిన్ డిపోలో పని చేస్తుంటారు. అక్కడే వారి కాపురం. ఒకనాడు ఐసిని కష్టపడి శత్రువును ప్రవహించింది. ఆ తరువాత ఒకనాడు కొందరు సంపన్న గృహిణులొక సభ నేర్పాటుచేసి ఐసిలాంటి వాళ్ళను పిలిచి, "పిల్లలు కలిగే విధంగా మీ భర్తలతో ప్రవర్తించవద్దాని ఉండేకోర్తారు. ఐసిని అంటుంది. "ఓ ఉన్యాసమ్మగారూ! ఆడీ లేకపోతే, మేం చచ్చిపోతాం తల్లీ ఈ అంధకార ఇంధుంలోపడి, తల్లీ మాకు భాగ్యభోగ్యాలు లేనేలేవు. అదైనా ఉంచండి" రోజంతా శ్రమపడి, డబ్బు అందించే సర్వసౌభాగ్యాలకూ అనందాలకూ దూరమైన అశ్రమజీవులు అంత హాయిగా నిద్రపోవడానికి గల కారణాన్ని కవి కొండల వారు ఐసిని నోట చెప్పించారు. అలాగే 'లిగాడు'లో లిగాడు త్రాగడానికి వెళ్తే లిగత్తె వాడికోసం ఎదురుచూస్తూ, ఉన్న కొద్దిగంజి వాడికోసం అట్టిపెట్టి ఎదురుచూస్తూ ఉంటుంది. అదే కథలో రైలు డ్రైవరు ఎలూప్ త్రాగడానికి పోతే వానిభార్య క్లబ్బుకు పోతుంది. ఎంత తేడా! ఈ రెండు తరగతుల దంపతుల దాంపత్యంలోని భేదాన్ని కవి కొండలవారు ఎంతో తక్కగా చిత్రిస్తారు ఈ కథలో.

ఇలాంటి తక్కని కథలు, మనలను మనం మరిచిపోయేట్లు చేసేకథలు. చక్కని వీక్షణలుదెప్పే కథలు కవికొండల వెంకటరావుగారు ఎన్నో వ్రాశారు. 'నానుగెడ్డు'మ అప్పులవాడు తోలుకెళ్తే తానే ఎద్దయి గానుగను త్రిప్పిన పత్తెమ్మను తలచుకుంటే ఒళ్ళుజలదరిస్తుంది. 'రాయులూ! ఇంకా ఇంకరంబండి రాలేదూ,' కథలో రోజంతా రైల్వే లైను మీద పనిచేసి రాత్రికి పిల్లనంత త్వరగా భర్తను చేరుకోవాలనే తహతహతో ఎదురొత్తె మెయిల్ ఎక్కబోయి రైలు క్రింపడి మొక్కలైపోయిన సూరి తిరంపుకు వస్తే హృదయాన్ని ద్రవింపచేస్తుంది. 'ఎన్ని అమావాస్యలు'లో పకాన్‌కు కట్టవలసిన వడ్డీ గురించి ఆలోచిస్తూ పోలీసు సూపరింటెండెంటుగారి కారు క్రిందపడి కనుకలేకుండా స్వర్గస్తురాలైన పాపిడి గుర్తు వస్తే మనసు దరించిపోతుంది. విశేషం ఇలాంటి సన్నివేశాలను సృష్టించి చక్కని కవికొండల వెంకటరావుగారి పరిశీలనా ఎటిమి, ప్రజ్ఞ అనన్యసామాన్యములు

ఇక కొన్ని కథలు తక్కని హాస్యాన్ని అందిస్తాయి "పడకగది-వంటగది"లో కర్పూరావు నంపన్నుడు, చదువుకున్న వాడు, సరదామనిషి, భార్య శశికాంత మాట కారి, ఇక్కడ వారి సంసారం ఎలా ఉంటుందో ఒక సన్నివేశంలో చూపిస్తారు, కడుపు చెక్కలయ్యేట్లు నవ్విస్తూ కర్పూరావుకు సినీతారల పిచ్చాలంటే మోజు. వాటిని తెచ్చి గోడలకు తగిలించి భర్తకు పాఠం చెప్పడంకోసం ఒకనాడు భర్త వచ్చేసరికి పడకగదిలో వి బొమ్మలిన్నిటినీ నాన్స్ పేపర్లంటించి వేస్తుంది

భార్యామణి. నంద్రెండు కొట్టడంతోనే భర్త వచ్చి లాల్చీ చేతులు పైకెగబోసుకుంటూ "మాడోనేవ్! ఆ రాయి యిలాతే!" అంటూ మేడకొట్టిన పటం తగిలించి కాళ్ళు కడుక్కొనడానికి పెరట్లోకి వెళతాడు. తిరిగి వచ్చేసరికి శశికాంత ముందుగా మాడైన్ లో నుండి కత్తిరించి పెట్టుకున్న గోరిల్లా బొమ్మదానిమీద కరిపించి వేస్తుంది. ఆభర్త వచ్చి, లోపలికి, పడకగదిలో ప్రవేశించాక ఉండేదో స్పష్టంగా కన్పిస్తుంది.

పై కథలన్నింటిలోనూ తక్కని సన్నివేశ కల్పనమూ, పాత్ర పోషణమూ కన్పిస్తుంది. ఇంకా ఇలాంటివే చిరకాలం నిలిచే మంచి కథలు '766 శకుంతల', 'ఈ గండం గడవనివ్వండి' వంటివి అనేకం ఉన్నాయి. కాని కొన్ని కథలు కొంత నిరాశను కలిగిస్తాయి. కొన్ని కథలు ఆరంభంలో ఎంతో ఆసక్తిదాయకంగా ఉంటాయి. కాని చక్కదోచినట్లు తేలిపోతుంది. కొన్ని పాత్రలు తన్నట్లుండి తగినంత కారణం లేకుండా తమ ప్రవృత్తికి భిన్నంగా ప్రవర్తించడం (సన్యేందిర) ఇతివృత్తంలో బిగువు సడలి వక్రమార్గాన్ని త్రొక్కడం' (అనుకోని లా. అనుకోని దీపి). అవసరమైన వానికంటె అధికంగా పాత్రలను, సన్నివేశాలను ప్రవేశపెట్టడం (ఆ కొలఱల్లో పిన్న సంగతిమీద ఈ రోజుల్లో ఒక కథ). మొదలైనవి దీనికి కారణం. మరికొన్ని కథల్లో తక్కని సన్నివేశాన్ని కల్పిస్తారు. కాని కథ కథనంలో నిర్లక్ష్యం వలన రావలసినంత ఎఫెక్ట్‌రాదు (ఎవరిక్కార్య దొడ్డది?) కొన్ని కథలు తొలిగా చిన్న పిల్లలకుసేపే పరమానందయ్యశిష్యుల కథల్లాగుంటాయి: 'మంచన్న పరధ్యానం', 'మాయగాడ మరెమిటది' మొదలైనవి ఈ తెగకు చెందినవి. కొన్ని కథలు కథలు అనిపించుకోవు ఎవరోయిద్దరువ్యక్తులుచదురై చమత్కారరహితంగా ఏవో నాలుగు మాటలు మాట్లాడుకుని ఎవరి దారిని వారు పోవడంతో కథ కంచికి వెళుతుంది. 'ఓ.కె.దెన్' అలాంటి కథల్లో ఒకటి కొన్ని ఏదో లీగల్ పాయింట్‌తో కూడినవై ఉంటాయి. వీనిలో సామాన్య పాఠకుడంతగా ఆనందించలేడు. 'వస్తువుల ఇలువు' లాంటివి కొన్ని కథల లాంటివి వున్నాయి. పోతే కథ మధ్యలో అక్కడక్కడ కవికొండలవారు చిన్నచిన్న గేయాలు వ్రాస్తూ వుంటారు. ఇవి కథాగమనాని కడ్డం తగులుతూ పాఠకునికి కొద్దిగా బాధను కలిగిస్తాయి. అక్కడక్కడ కథ మధ్యలో ప్రకృతిని, పరిసరాలను వర్ణిస్తుంటారు. ఈ విధమైన విస్తృతమైన వర్ణనలు గేయములలో ఇమిడినంతగా కథానికలో ఇముడవు. కథలో బిగువు సడలకూడదు. అంటే ప్రతి పదాన్నీ తూచితూచి ప్రయోగిస్తే కథ ఎక్కువ రసానుభూతిని కలిగించి, పాఠకుని హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ వర్ణనల వలనే కొన్ని కథలు ఆశించినంత అనందాన్ని కలుగజేయవు. మరోకటి కొన్ని కథల్లో అక్కడక్కడ రచయిత అడ్డువస్తూ ఉంటారు. రచయిత కథను చెబుతూ "ఇది నిజంగా జరిగిన సంగతే: కాని పాఠకులు దీన్ని ఒక వార్తగా అందుకుంటే బాగుంటుంది అని అభిప్రాయం...అరే! అప్పుడే నిజం కల్లగా మారిపోయెనే" తప్పనిసరిగా వ్రాయవలసి వస్తాయి. కొన్ని సంగతులు పాఠకుణ్ణి ఒక్కో ఓమూల నుంచి ఇంకో మూలకు తీసుకుపోవాలి అంటే ఎలాచెప్పండి!అంటూ

యోదులైన రచయితలు

—టి. ఎమ్. సి. రఘునాథన్

ఉసుతోక దారిపోతూ తుంచిపోసే పువ్వుమాదిరి బ్రతుకు నాకొద్దు. నా కలం వాడికత్తిలా దీరి చెలిగెయ్యాలి ఉక్కు పరిశ్రమకున్న ఖ్యాతిని సంతరించుకోవాలి రాజ్యాంగంలో భాగంగా నా కవితకొక పీఠం సమకూడాలి.

ప్రముఖ సోవియట్ కవి మయకోవ్‌స్కీ వ్రాసిన ఈ అమరగీతం, రచయిత కర్తవ్యం ఏమిటో సరిగ్గా, సమర్థతతో వివరిస్తుంది.

కాని, ప్రపంచంలో కొన్ని దేశాలలో కొందరు రచయితలు ఇంకా రచయిత ఆకాశ హర్మ్యాలలోనే గూడుకట్టుకు తూర్చోవాలనీ, ఈ అలగా జనంతో కలియకూడదనీ, సమాజంతో పొత్తు పెట్టుకోని కళాసాహిత్యాలు గురు పీఠంలా వుండాలనీ నమ్ముతున్నారు. కాని సోవియట్ రచయితల విశ్వాసం వేరు, ఏ వ్యక్తి సమాజంలో జీవిస్తూ, దానికి వెలిగా వుండలేడు. రచయిత అనలే వుండలేడు—అంటారువారు. జీవితాన్నీ, పరిసరాలనూ అతడు విడిచిపోలేడు. అందుచేత ప్రతి రచయితా జీవితం గురించి, సామాజికదృక్పథాలు గురించి, భావాలు గురించి ఏదో ఒక దృక్పథాన్ని చెప్పవలసే వుంటుంది. ఈ సత్యాన్ని నిరాకరించి, తనసామాజిక బాధ్యతనూ, పౌరధర్మాన్నీ పూర్తి చేయడానికి జంకితే అయనను తరిత మరిచిపోతుంది. అతనిగురించి చెప్పుకొనేవాడు, కన్నీరు పెట్టేవాడు. మన్నాద చూపేవాడు వుండడు. క్షిప్తంలో చెప్పాలంటే ప్రజల్ని మరిచిన రచయితను ప్రజలూ మరుస్తారు.

సోవియట్ రచయితకి సత్యం తెలుసు. అంతేగాదు. సామాజిక బాధ్యతవున్న రచయిత ప్రేక్షక మాత్రుడుగా వట్టి వ్యాఖ్యాతగా మాత్రమే వుండిపోరాదనీ సమాజ పోరాటాలలో, కృషిలో గట్టిగా పాల్గొనాలనీ భావిస్తాడు. అర్థ శతాబ్దానికిపైగా సోవియట్ రచయితలో ఏంపొందిన ఈ ఉదాత్త, ఉన్నత ఆశయాలు దీనికి సాక్ష్యం

ఇరువదవదశాబ్దిలో ప్రపంచ పెట్టుబడిదారీ విధానం విప్లవ ప్రతిఘటన కుట్రల ద్వారానూ, ప్రత్యక్ష దోక్కం ద్వారానూ ప్రపంచంలో ప్రప్రథమంగా ఏర్పడిన సోషలిస్టు రాజ్యాన్ని మొగ్గలోనే తుంచివేయ్యా లనుకున్నప్పుడు సోవియట్ రచయితలు ప్రేక్షకులుగా వుండిపోలేదు. కమ్యూనిస్టులూ, పార్టీ సభ్యులు కాని వారూ అంతా పార్టీ పైనికులనీ కాని రాయవారులమనే అనుకొన్నారు

ప్రథమ పంచవర్ష ప్రణాళికల కాలంలో సోవియట్ రచయితలు పద్దులురాస్తూ కూర్చోలేదు. అతి వేగంగా, అత్యధికంగా దేశాన్ని మార్చివేస్తున్న ఘటనలలో ఉత్సాహంతో పాల్గొన్నారు. దేశంలోని పెద్ద పరిశ్రమలకూ, సమష్టిక్షేత్రాలకూ, నిర్మాణ ప్రాజెక్టులకూ వెళుతున్న షాక్ బ్రిగేడ్‌లలో చేరేరు. ఆ అనుభవాలతోవ్రాసిన గ్రంథాలలో ఆ నిర్మాణ దశలో సోవియట్ ప్రజలు కనబరచిన వీరత్వం ప్రతిబింబించింది.

పోరాటమూ, పునర్నిర్మాణమూ జరుగుతున్న ఆ కష్ట దినాలలో రచయితలు విప్లవ కాలంలోలాగానే ఏకాగ్రతతో తమ సిద్ధాంత సూత్రాలను దృఢపరచుకొన్నారు, కమ్యూనిస్టు ఆశయాల యెడ తమ నిష్ఠాసానిని విరూపించేరు. రచయిత ఎదిత కర్తవ్యానికి అవమానం పుటించేవాని యెడ ప్రేవ్ వ్యతిరేకం కనబరచేరు. ఆ దినాలలో సోవియట్ రచయితలు వాస్తవ స్వదేశాభిమానులుగా, అంతర్జాతీయ వాదులుగా, ప్రపంచ భవిష్యత్తు గురించి విశేష శ్రద్ధ కలవారుగా వ్యవహరించేరు.

యూరపియన్, అమెరికన్ సామ్రాజ్యవాదుల పోషణలో జర్మన్ నాజీజం ఇలా రూపుకొంటున్న కాలంలో, మాక్సిమ్‌గోర్కీ పెట్టుబడిదారీ ప్రపంచ రచయితలకు సూటి ప్రశ్న వేసేరు. "సంస్కృతి నాయకులారా మీరు ఎవరి పక్షం?"- అన్నారు. సోవియట్‌కు వ్యతిరేకంగా సాగుతున్న యుద్ధ ప్రయత్నాలను వ్యతిరేకించమనీ, నూతన ప్రపంచ యుద్ధ ప్రమాదాన్ని ప్రతిఘటించమనీ ఆ రోజుల్లోనే మాక్సిం గోర్కీ, ఇతర రచయితలూ పాశ్చాత్య రచయితలని కోరేరు.

యుద్ధం ప్రారంభం అయింది. సోషలిజం లేకుంటే, తమ సోషలిస్టు మాతృదేశం లేకపోతే కళకు స్వేచ్ఛ వుండదని గట్టిగా విశ్వసించిన సోవియట్ రచయితలు దేశరక్షణ మహాయుద్ధంలోకి వురికేరు. యుద్ధకాలంలో వారు నిస్వార్థంగా, ధీరత్వంతో పనిచేశేరు.

అంతకు పూర్వం స్పెయిన్‌లో అంతర్యుద్ధం జరుగుతున్నప్పుడు ఇల్యా ఎహ్రన్‌బర్గ్, అలెక్సీ టాల్‌స్టాయి మొదలైన సోవియట్ రచయితలు అన్ని దేశాలలోని రచయితలతో సోదర భావం నెరపే అంతర్జాతీయ దృక్పథంతో యుద్ధ జ్వాలలలోవున్న స్పెయిన్‌కు వెళ్ళేరు.

అంతకు ముందే చెప్పినట్లు రచయిత ఎవ్వరూ రాజకీయ వాస్తవానికి. వాస్తవ జీవితానికి దూరంగా వుండలేరు, సోవియట్ రచయిత పుస్తక రచనకే పరిమితుడు కాడు అతని కార్యక్రమాలు ప్రజలతో, వారి సృజనాత్మక కృషితో విస్తృతంగా, బహురూప సంబంధాలు పెట్టుకొని కొనసాగుతాయి. సోవియట్ సమాజం యొక్క స్వభావం నుంచి ఉత్పన్నమయ్యే అతని సామాజిక పాత్ర పరిధంగానే ఆ సంబంధాలు ఏర్పడతాయి. అందు చేతనే సోవియట్ జీవిత రంగాన్నింటితో సోవియట్ రచయిత సగాఢ సంబంధాలు, కలిగివుంటాడు

ప్రపంచాన్ని కమ్యూనిస్టు పద్ధతులమీద పునర్నిర్మించే సాధనాలలో అతని సాహిత్యం ఒకటవుతుంది. అదే విధంగా ప్రపంచ మంతటా శాంతి, న్యాయం, సామాజికాభివృద్ధి నెలకొనడానికై సాగించే పోరాటంలో పాల్గొనడం సోవియట్ రచయితల సాంప్రదాయం అయింది

"సమాజ రచయిత సమాజంగానే యోధుడై వుంటాడు" అన్నారొకప్పుడు హరీంద్రనాథ చట్టోపాధ్యాయ. దీనికి సోవియట్ రచయితలే ప్రత్యక్ష సాక్ష్యం.

అభియోగం (గల్పిక)

శుక్రవారం ఏదో ఒక కథ రాయాలనే అలోచన ఇంకా అలోచన రూపంలోనేవుంది వారానికో కథ 'కోటా' పూర్తిచేయకపోతే మనసు అదోలా వుంటుంది.

అందుకని ప్రొద్దున్నే ఏది పాత వారపత్రికలు ముందేసుకు కూచున్నాను. కథకు ఏ దన్నా బడియా "లాగు" దాపున నేనిలా ఓ వారపత్రిక తెరచానో లేదో ఇంతలో తుపానలా దూసుకొచ్చిన నా తెడుగుగ్గా వున్న కుర్రోళ్లో కూలబడింది ఓ యువతి ఆ అమ్మాయికి పాతికేళ్ళుంటై చూడడానికి నడుసుగానే కనబడుతోంది. కాని మొహంమీద కోపం, అసహ్యం. అవహనం తాలూకు లక్షణాలు తాండవమాడుతున్నై. ఆడదాని మొహంలో అలాంటి లక్షణాలు చూడడం నా కాట్టి ఇష్టంలేదు అందుకని "మా ఆవిడనాడు ఇంట్లో వున్నాలు" అన్నాను ఆవిడవైపు చూస్తే

"నాకామెతో ఎన్నేదు." అన్నది ఆ